క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసాటౌన్: పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పలువురికి శనివారం సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేశారు. ఫరత్ సుల్తానా (రూ.42,500), ఎస్‌కే పాషా (రూ.19వేలు), ఖలీదా తబస్సుమ్ (రూ.24వేలు), ఆస్మాబేగం (రూ.10వేలు), నసీమబేగం (రూ.8వేలు), యూసుఫ్‌ఉద్దీన్ (రూ.14వేలు)కు మంజూరైన చెక్కులు అందించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ఫారూక్ అహ్మద్, నాయకులు ఆసిఫ్, తదితరులున్నారు.

దళిత సంఘాల ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

కుభీర్: హైదరాబాద్‌లో ట్యాంక్‌బండ్‌పై 125 ఫీట్ల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు, కొత్తగా సచివాలయానికి అంబేడ్కర్ భవన్‌గా నామకరణ చేయడంపై దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయం వద్ద శనివారం కృతజ్ఞత సభ ఏర్పాటుచేసి సీఎం కేసీఆర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, మండల అధ్యక్షుడు అనిల్, మాజీ జెడ్పీటీసీ చవాన్ శంకర్, చొండి సర్పంచ్ చంద్రకాంత్, జుమ్మ సర్పంచ్ అర్చన, ఐక్య మాల సంఘాల అధ్యక్షుడు సందీప్ తదితరులు ఉన్నారు.

విశ్వబ్రాహ్మణ బంధు ప్రకటించాలి



మాట్లాడుతున్న హన్మాండ్లు, శ్రీనివాస్

భైంసాటౌన్: ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులను ఆదుకోవాలని, విశ్వబ్రాహ్మణబంధు ప్రకటించి ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలు అందించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హన్మాండ్లు, కోశాధికారి శ్రీనివాస్ కోరారు. పట్టణంలో శనివారం భైంసా పట్టణ, మండల సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు సీఎం కేసీఆర్ ప్రకటించిన రూ.250 కోట్ల నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. విశ్వబ్రాహ్మణులకు బీమా కింద రూ.5 లక్షలు అందించాలన్నారు. త్వరలో నియోజకవర్గంలో విశ్వబ్రాహ్మణ గర్జన నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు అనసూయ శ్రీనివాస్, వార్ల గంగాధర్, దేగాం ప్రకాశ్, గోవింద్, గోపాల్, శ్యాంసుందర్, సాగర్, బంతి మురళి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘం వైస్ చైర్మన్‌గా చాకెటి లస్మన్న



లస్మన్నను సన్మానిస్తున్న నాయకులు

భైంసారూరల్: మిర్జాపూర్ సహకార సంఘం వైస్ చైర్మన్‌గా చాకెటి లస్మన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం భైంసాలోని సహకార సంఘం కార్యాలయంలో వైస్ చైర్మన్‌గా ఆయన ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సాయినాథ్ తెలిపారు. తనపై నమ్మకంతో ఎన్నుకున్న డైరెక్టర్లు, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి లస్మన్న కృతజ్ఞతలు తెలిపారు. పలువురు ఆయన్ను సన్మానించారు. చైర్మన్ దేవేందర్‌రెడ్డి, నాయకులు పండిత్, మధుకర్, సోలంకి భీంరావు, చంద్రకాంత్, సీఈవో తానాజీ, డైరెక్టర్లు తదితరులు ఉన్నారు.

నర్సరీ సందర్శన



నర్సరీ పరిశీలిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని నర్సరీని ఎంపీపీ కొంద్ర రేఖ, ఎంపీడీవో అల్లాడి వనజ శనివారం సందర్శించారు. వివిధ రకాల పూలు, అలంకరణ మొక్కలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మొక్కలకు నీళ్లు పట్టాలని నిర్వాహకునికి సూచించారు. ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, కోఆప్షన్ మెంబర్ ఫసి, నాయకుడు దేవోళ్ల పోశెట్టి ఉన్నారు.

నిర్లక్ష్యం నీడన చెరువులు

- గతేడాది వర్షాలకు కోతకు గురైన రాజూర గోవింద్ చెరువుకట్ట
- కొట్టుకుపోయిన పంట కాల్వలు
- పంటలకు నీరందక రైతుల ఇక్కట్లు
- పట్టించుకోని అధికారులు



వర్షాలకు కోతకు గురైన రాజూర గోవింద్ చెరువు కట్ట

లోకేశ్వరం: మండలంలోని చెరువులు, కుంటలు వర్షాకాలంలో జలకళ సంతరించుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చెరువుల పునరుద్ధరణకు మిషన్ కాకతీయ పథకం ప్రవేశపెట్టింది. ఇది సత్ఫాలితాలిస్తోంది. ప్రస్తుతం చెరువుల నిర్వహణపై దృష్టి సారించకపోవడంతో నిర్లక్ష్యపు నీడలో మగ్గిపోతున్నాయి. గట్టిగా వానలు కురిస్తే చెరువు, కుంటలకు గండిపడే ప్రమాదం కూడా లేకపోలేదు. గతేడాది రాజూర గోవింద్‌చెరువు కట్ట భారీ వర్షాలకు కోతకు గురైంది. పంటలకు చెరువు కింద నీళ్ల పారేందుకు నిర్మించిన కాలువలు కొట్టుకుపోయాయి. పంటలకు నీరందక రైతులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. వచ్చే వర్షాకాలంలో భారీ వానలు కురిస్తే కట్ట తెగిపోయే ప్రమాదం ఉన్నా మరమ్మతులపై అధికారులకు పట్టింపు లేకుండా పోయింది.

జిల్లాలో..

జిల్లాలో చెరువులు, కుంటలు 659 ఉన్నాయి. ఈ చెరువుల కింద 65,258 ఎకరాలు ఆయకట్టు భూమి ఉంది. చెరువుల నుంచి పంటలకు నీళ్లు పారాలంటే తప్పనిసరిగా సిమెంట్ పంట కాల్వలు నిర్మించి ఉండాలి. వీటిని నిర్మించాలని దశాబ్దా కాలంగా అధికారులకు మొర పెట్టుకుంటున్నా పట్టించుకోలేదని రైతులు వాపోతున్నారు. రాజూరలోని గోవింద్ చెరువు విస్తీర్ణం 550 ఎకరాలు. చెరువు నుంచి 350 ఎకరాలకుగాను 250 ఎకరాలకు మాత్రమే సాగు నీరందుతోంది. మండలంలోని చాలాచోట్ల మట్టి కాల్వలు చెట్లు, మట్టితో మూసుకుపోగా నీళ్ల పంటలకు పారడం లేదు. రైతులు బోర్లు వేసుకుని వరి, కంది, పత్తి, మొక్కజొన్న సాగు చేయాల్సిన పరిస్థితి.

ముళ్లపొదలు తీసేవారేరి?

మిషన్ కాకతీయ పథకంలో ద్వారా చెరువుల నిర్వహణపై దృష్టిసారించే వారే లేకుండా పోయారు. చాలావరకు చెరువు కట్టలపై ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు పెరిగాయి. చెరువు లోపల మొక్కలు పెరగడంతో అందులో దిగే పరిస్థితి లేకుండా పోయింది. ఉపాధి హామీ పథకంలో చెరువు కట్టపై పెరిగిన కంపచెట్లు తొలగించాలని ఆయకట్టుదారులు కోరుతున్నారు.

కాల్వలు నిర్మించాలి



చెరువు నీటిపైనే రాజూర, గడ్‌చాంద గ్రామాల రైతులు ఆధారపడి ఆయకట్టు కింద పంటలు సాగు చేస్తున్నారు. చెరువులో నీళ్లున్నా కాల్వలు మూసుకుపోవడంతో పంటలకు నీళ్లు పారడం లేదు. ప్రభుత్వం స్పందించి సిమెంట్ పంట కాల్వలు నిర్మించాలి.

– నర్సయ్య, రైతు, గడ్‌చాంద

మరమ్మతు చేపట్టండి



గతేడాది కురిసిన వర్షాలకు గోవింద్ చెరువు కట్ట కోతకు గురైంది. ఈ ఏడాది భారీ వర్షాలు కురిస్తే కట్ట తెగే ప్రమాదం ఉంది. జూన్ లోగా చెరువు మరమ్మతు కోసం నిధులు మంజూరు చేసి మరమ్మతు చేపట్టాలి.

– నల్ల రమేశ్, రైతు, రాజూర

ప్రతిపాదనలు పంపిస్తాం

చాలా చెరువులు, కుంటలు భారీ వర్షాలకు కోతకు గురైన మాట వాస్తవమే. ఎక్కడెక్కడ నిర్మించాలనేది ప్రభుత్వానికి త్వరలో ప్రతిపాదనలు పంపిస్తాం. నిధులు మంజూరు కాగానే చెరువు, కుంటలకు మరమ్మతు చేపడుతాం.

– అనిల్, ఇరిగేషన్ డీఈ, భైంసా

సీఎం కప్ టోర్నీని సద్వినియోగం చేసుకోండి



క్రీడామైదానాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కుంటాల/నర్సాపూర్(జి)/కడెం/ఖానాపూర్: మండల కేంద్రాల్లో ఈనెల 15 నుంచి 17వరకు నిర్వహించే సీఎం కప్ టోర్నీని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కుంటాల తహసీల్దార్ కలీం, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి కోరారు. శనివారం కుంటాల స్థానిక ఆదర్శ పాఠశాలలో క్రీడలు నిర్వహించే స్థలాన్ని ఎంఈవో ముత్యంతో కలిసి వారు పరిశీలించారు. నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని రైతువేదికలో ఎంపీపీ కొంద్ర రేఖ మాట్లాడారు. 15 నుంచి 36 ఏళ్లలోపు వయస్సు గల వారు ఆధార్ జిరాక్సు ప్రతులతో మండల పరిషత్ కార్యాలయాలు, పంచాయతీ కార్యదర్శుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. జెడ్పీటీసీ చిన్నరామయ్య, ఎంపీడీవో అల్లాడి వనజ, తహసీల్దార్ శ్రీకాంత్, ఎస్సై గీత, పీడీ దర్శనం దేవేందర్, కోఆప్షన్ మెంబర్ ఫసి, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు. కడెం మండలంలో ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈ టోర్నీలో పాల్గొనాలని ఎంపీపీ అలెగ్జాండర్ కోరారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు. ఈ టోర్నీని విజయవంతం చేయాలని ఖానాపూర్ ఎంపీపీ మోహిద్, ఎంపీడీవో మల్లేశ్ కోరారు. తహసీల్దార్ రాజమోహన్, కమిషనర్ రత్నాకర్‌రావు, వైస్‌ఎంపీపీ వాల్‌సింగ్, ఎంపీఓ చంద్రశేఖర్ ఉన్నారు.

అటెన్షన్ ప్లీజ్ — వేలాడుతున్న విద్యుత్ తీగలు



సారంగపూర్: మండలంలోని జామ్-సారంగాపూర్ గ్రామాల మధ్యలో ప్రధాన రహదారికి పక్కనే పంట పొలాల్లోని విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. మొక్కజొన్నకు తగిలేలా తీగలు వేలాడుతుండటంతో రైతులు పంటను కోసే ప్రతిసారి భయంతో పనులు చేసుకునే పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి మిడిల్ పోల్ వేయించి తీగలు సరిచేయాలని కోరుతున్నారు.

సంబంధిత అధికారి: సాయికిరణ్, ఏఈ ట్రాన్స్‌కో, సెల్: 94408 11705

రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం



పెంబిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

- ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్

కడెం/ఖానాపూర్/పెంబి: రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ పేర్కొన్నారు. శనివారం కడెం మండలంలోని కొండుకూర్, నర్సింగాపూర్, చిట్యాల్, లింగాపూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరిధాన్యం, ఖానాపూర్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఖానాపూర్ పీఏసీఎస్, పెంబిలోని రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లో పంటను అమ్ముకోవాలని సూచించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. అనంతరం ఖానాపూర్ మండలం తర్లపాడ్‌లో సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ జీవన్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ రఫీక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వేణుగోపాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు స్టీఫెన్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాము నాయక్, మున్సిపల్ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుప్పాల శంకర్, వైస్ ఎంపీపీ వాల్‌సింగ్, నాయకులు విలాస్, శంకర్, అశోక్, దేవేందర్, రైతులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో ఆహ్లాదం కరువు!



సెప్టిక్‌ట్యాంక్ లీకేజీతో దుర్గంధంగా పరిసరాలు



మొక్కలు ఎండిపోయి చెత్తతో నిండిన దృశ్యం

- దుర్గంధమయంగా పరిసరాలు
- ఇష్టారీతిన వాహనాల పార్కింగ్
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

భైంసాటౌన్: భైంసా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ అధ్వానంగా మారింది. పరిసరాల్లో దుర్గంధంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. బస్టాండ్ ఆవరణలో ఖాళీస్థలాల్లో పెంచిన మొక్కలు ఎండిపోయి కనిపిస్తున్నాయి. మొక్కల గురించి పట్టించుకునే వారు లేకపోవడంతో బస్టాండ్ ఆవరణలో పచ్చదనం కరువైంది. అంతేగాక ప్రయాణికులు కూర్చునేందుకు కుర్చీలు సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. ఎండాకాలం కావడంతో ఫ్యాన్లు సరిపోక ఉక్కపోతతో ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్‌లోకి ప్రవేశించే మార్గంలో ద్విచక్రవాహనాల ఇష్టారీతి పార్కింగ్‌తో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

పచ్చదనం కరువు..

ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఖాళీ స్థలాల్లో ప్రయాణికులు, ఇతరులు బహిరంగ మూత్రవిసర్జన చేయకుండా ఇదివరకు మొక్కలు నాటి, వాటి చుట్టూ ఫెన్సింగ్ వేయించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడంతో అవి ఏపుగా పెరిగి ఆహ్లాదకరంగా మారింది. కానీ, రానురాను మొక్కల గురించి పట్టించుకోకపోవడంతో అవి ఎండిపోయాయి. అలాగే బస్టాండ్ ఆవరణలోని సెప్టిక్ ట్యాంక్ పగిలిపోవడంతో నీరంతా ఆవరణలోకి చేరి దుర్గంధంగా మారింది. డ్రెయినేజీ నీరు, సెప్టిక్ ట్యాంక్ లీకేజీ నీటితో ప్రయాణికులు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు.

ఇబ్బంది లేకుండా చూడాలి

ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. ఆవరణలో దుర్గంధం వెదజల్లుతోందని, సెప్టిక్‌ట్యాంక్ నీరు లీకేజీలు లేకుండా చూడాలని, వాహనాలు ఇష్టారీతిన పార్కింగ్ చేయకుండా చర్యలు చేపట్టాలని సూచిస్తునారు. ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

రైతు బజార్లలో..



కూరగాయలు	కిలో(రూ.లో)
టమాట	10
వంకాయ	40
బెండకాయ	40
పచ్చిమిర్చి	50
కాకరకాయ	50
బీరకాయ	60
క్యారెట్	100
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	120
అల్లం	50
ఎల్లిగడ్డ	60
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	20

– నిర్మల్ టౌన్

సినిమాలు

తిరుమల:	రామబాణం
నారాయణ:	విరూపాక్ష

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఖానాపూర్: మండలంలోని సుర్జాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో ట్రీ కటింగ్‌తోపాటు పలు మరమ్మతు దృష్ట్యా ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఖానాపూర్ ఏఈ తిరుపతి తెలిపారు. సుర్జాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో బాదన్‌కుర్తి, సుర్జాపూర్, మస్కాపూర్, మేడంపల్లితోపాటు మామడ మండలం వెంకటాపూర్ గ్రామాల్లో కరెంట్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

బీజేపీలో చేరిక

సారంగపూర్: మండలంలోని గొడిసెర గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు సూర్యనారాయణ శనివారం బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో తన నివాసంలో పార్టీలో చేరారు. ఆయనకు మహేశ్వర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ మండల అధ్యక్షుడు విలాస్, నాయకులు అయిండ్ల మధు, సిద్దాపూర్ శేఖర్, తిరుమలచారి తదితరులు ఉన్నారు.

దుస్తులు అందజేత

భైంసాటౌన్: పట్టణంలోని స్వామి వివేకానంద ఆవాసం విద్యార్థులకు శనివారం దుస్తులు పంపిణీ చేశారు. నిర్మల్‌కు చెందిన గుమ్మడోల్ల దత్తాత్రేయ, గంగాధర్(కొండాపూర్) ఆవాసంను సందర్శించి విద్యార్థులకు దుస్తులు అందించారు. కార్యక్రమంలో ఆవాస్ ప్రముఖ్ లింగారెడ్డి ఉన్నారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె



మామడలో మద్దతు తెలుపుతున్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



ముథోల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న వీవోఏలు

మామడ/లోకేశ్వరం/నర్సాపూర్(జి)/ముథోల్/పెంబి: జిల్లావ్యాప్తంగా వీవోఏల నిరవధిక సమ్మె కొనసాగుతోంది. మామడలో దీక్షా శిబిరాన్ని బీజేపీ నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సందర్శించి మద్దతు తెలిపారు. ప్రభుత్వం వీవోఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు బాపురెడ్డి, ముత్యంరెడ్డి, గంగన్న, సంతోష్ ఉన్నారు. లోకేశ్వరంలో మండల వీవోఏల సంఘం అధ్యక్షుడు రమణారెడ్డి, వీవోఏలు సమ్మెలో పాల్గొన్నారు. నర్సాపూర్(జి)లో సమ్మెకు బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి, జిల్లా నాయకులు సంఘీభావం తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజు, సామ రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు. ముథోల్‌లో వీవోఏలు అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి సమ్మెలో పాల్గొన్నారు. వీవోఏల మండల అధ్యక్షులు కమిళ రాజు తదితరులు ఉన్నారు. పెంబిలో సమ్మెకు బీజేపీ నియోజకవర్గ నాయకురాలు, జెడ్పీటీసీ జానుబాయి మద్దతు తెలిపారు. మండల అధ్యక్షుడు సదాశివ్, నాయకులు గోపాల్ రెడ్డి, గోవింద్, ఉపేందర్, శేఖర్, రమేశ్, సాయి ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



ఖానాపూర్: పరామర్శిస్తున్న జెడ్పీటీసీ జానుబాయి

ఖానాపూర్: మండలంలోని తర్లపాడ్ గ్రామానికి చెందిన పెద్ది గంగమల్లు గుండెపోటుతో మృతిచెందగా, శనివారం బాధిత కుటుంబాన్ని బీజేపీ నాయకురాలు, పెంబి జెడ్పీటీసీ జానుబాయి పరామర్శించారు. అంతకుముందు ఎక్బాల్‌పూర్ గ్రామంలో ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. నాయకులు గోపాల్‌రెడ్డి, ఉపేందర్, వెంకటేష్, రమేష్, బీరయ్య, నర్సయ్య, పవన్, రాజన్న, భీమన్న, నరేందర్, బుక్యా లక్ష్మణ్ ఉన్నారు.

- మండలంలోని మస్కాపూర్‌కు చెందిన సాయిరాజ్ కూతురు మోక్షిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు, గ్రీన్ ఇండియా చాలెంజ్ డైరెక్టర్ పూర్ణచందర్ నాయక్ శనివారం పరామర్శించారు. అంతకుముందు సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి నంది రామయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు.

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లికి చెందిన పోతుగంటి సాయన్న(55) అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్ అతన్ని పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. నాయకులు గంగారాం, రాజు తదితరులు ఉన్నారు.

అందుబాటులో టార్పాలిన్

ముథోల్: రైతులకు టార్పాలిన్ అందుబాటులో ఉన్నాయని పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇవి కావల్సిన రైతులు ఆధార్ కార్డు తీసుకుని కార్యాలయానికి రావాలని సూచించారు. 15 కేజీలకు రూ.2400 ధర ఉందని తెలిపారు.

'ఉపాధి అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం'



ఉపాధి పనులు పరిశీలిస్తున్న బొజ్జు

ఖానాపూర్: కాంగ్రెస్ హయాంలో ప్రవేశపెట్టిన ఉపాధిహామీ పథకాన్ని అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు ఆరోపించారు. మండలంలోని బాదనకుర్తి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం పరిశీలించి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ హయాంలో వందరోజుల ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టిందన్నారు. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వాలు మాత్రం ఆ పథకాన్ని సక్రమంగా అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. కూలీలకు పని ప్రాంతంలో సక్రమంగా సౌకర్యాలు కల్పించకపోవడంతోపాటు పనిచేసిన కూలీ డబ్బులు సకాలంలో చెల్లించడం లేదన్నారు. నాయకులు దయానంద్, చిన్నం సత్యం, షబ్బీర్ పాషా, నిమ్మల రమేశ్, తోట సత్యం, సలీంఖాన్, జంగిలి శంకర్ తదితరులు ఉన్నారు.

ఉపాధి పనులు పరిశీలన



ఊటకుంట పనులు పరిశీలిస్తున్న విజయలక్ష్మి

కుభీర్: మండలంలోని రంజని, రంజనితండా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను డీఆర్‌డీవో పీడీ విజయలక్ష్మి శనివారం పరిశీలించారు. ఊట కుంటలు, సమతల కందకాలు తదితర పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఏపీవో హరిలాల్, సీసీ గంగాప్రసాద్, సర్పంచ్ రంగారావ్, ఫీల్డ్ అసిస్టెంట్ దిలీప్ ఉన్నారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వం



మాట్లాడుతున్న మోహన్‌రావు పటేల్

తానూరు: ఎన్నికల హామీలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని ముథోల్ బీజేపీ నాయకుడు మోహన్‌రావుపటేల్ ఆరోపించారు. మండలంలోని తొండాల, జౌల(బి) గ్రామాల్లో శనివారం గడపగడపకూ బీజేపీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వారికి పర్మినెంట్ చేస్తానన్న హామీలను ప్రభుత్వం ఇప్పటికి నెరవేర్చలేదన్నారు. తానూరు మండలంలో ఇప్పటికి వరకు డబుల్ బెడ్రూంలు మంజూరు చేయలేదన్న విషయాన్ని గుర్తుచేశారు. మధుపటేల్, జ్ఞానేశ్వర్, రమేశ్‌పటేల్, జ్ఞానేశ్వర్, కార్యకర్తలు పాల్గొన్నారు.